హరిహరపుత్ర

# శ్రీ గురునాథస్వామివారి

## వ్రతకల్పము

సంకలనకర్త

బ్రహ్మశ్రీ అవ్వారి వేంకటేశ్వరశర్మగారు

ప్రచురణ

బొడ్డుపల్లి చిదంబరశాస్త్రి

Scanned by CamScanner

శ్రీ రామ

శ్రీ హరిహరపుత్ర గురునాథస్వామినే నమః

# శ్రీ గురునాథస్వామివారి

## పూజావిధానము

### షోడశోపచారములతో

(పురాణాంతర్గతము)

సంకలనము

బ్రహ్మశ్రీ జనాన్ఖభట్ల వీరేశ్వరశాస్త్రిగారిచే

పరిష్కరింపబడి

చిరంజీవులు బొడ్డుపల్లి చిదంబరశాస్త్రిచే

ముద్రించి ప్రకటింపబడియె

Scanned by CamScanner

ప్రథమముద్రణ
ప్రమాథి - మహాశివరాత్రి

ప్రతులకు :

బొడ్డుపల్లి చిదంబరశాస్త్రి
D. No, 5-16-8/2
2/16 బ్రాడీపేట, గుంటూరు - 2.
Pin. 522002

వెల రు. 5/-

ముద్రణ
పంచాక్షరీ ప్రెస్
బ్రాడీపేట, గుంటూరు-2.

Scanned by CamScanner

శ్రీ రామ

శ్రీ శివాయ గురవేనమః

సూతమహాముని! హరిహరుల తనూభవుడగు గురునాథస్వామివారి వృత్తాంతము మీరు వినిపింపగా విని సంతసించినాము. పూజావిధివిధానాదికము తెలుపుడని కోరగా వారిట్లు శెలవిచ్చిరి.

వ్రతముచేయు సంకల్పముగల వారు గృహద్వారాదికమునకు మామిడిమండలచేతగాని, తమలపాకులచేతగాని తోరణములుగా అలంకరించి గృహములో ఈశాన్యభాగమున బాగుచేసి పీటకు పసుపురాచి నూతన వస్త్రమును పరచి బియ్యపుపిండిచే అష్టదళమును వేసి కుంకుమబొట్లచే అలంకరించి అందుపై పదిగిద్దలు బియ్యముపోసి పైన తమలపాకుల పరచి అందుపై హరిహరాత్మజుడైన గురునాథస్వామివారి స్వరూపముగ (విభూతిపండునకు గంధకుంకుమబొట్లచే అలంకరించిన ఆవిభూతిపండును) మంటప మధ్యభాగమున నుంచి, శివసంబంధమగు - త్రిశూలము, ఖడ్గములు, విష్ణుసంబంధమగు - శంఖ చక్రములు శక్తి కొలది సంభవించినంతవరకు - మంటప మధ్యభాగమున నుంచవలెను. తూర్పుముఖముగా (యజమానులు) భార్యాభర్తలు (భార్య ఉత్తరము - భర్త దక్షిణమున) కూర్చుని

(పూర్తిగా భక్తితో అఖండదీపారాధన చేసి)

ఆచమ్య ఓం కేశవాయస్వాహా, ఓం నారాయణాయస్వాహా ఓం మాధవాయస్వాహా, ఓం గోవిందాయనమః... మధుసూదనాయనమః ... హరేః శ్రీకృష్ణాయనమః

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః - ఏతే భూమిభారకాః - ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే। ఓం భూః ... బ్రహ్మ భూర్భువస్సువరోమ్। శుభాభ్యాం- శుభే శోభనేముహూర్తే .... గృహే ... శుభతిథౌ అస్మాకం సహకుటుంబానాం (జ్ఞాతీనాంచ) క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం - మమ ఇహజన్మని శ్రీగురునాథేశ్వర ప్రసాదసిద్ధిద్వారా సర్వేష్ట వాంఛితపూర్త్యర్థ దీర్ఘాయుః - పుత్ర - ధన - ధాన్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం - శ్రీ గురునాథ దేవతారాధన పాయసహవిః వచనాదియుక్త శ్రీ హరిహరపుత్ర స్వరూప గురునాథస్వామి దేవతా ముద్దిశ్య శ్రీ గురునాథేశ్వరస్వామి దేవతాప్రీత్యర్థం- సంభవద్భిర్ద్రవ్యైః - సంభవిద్భిః పదార్థైః స్సంభవితా నియమేన యథాశక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే। ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం - మహాగణాధిపతి పూజాం కృత్వా।

Scanned by CamScanner

## —: గు రు నా థే శ్వ ర పూ జ :—

ఆచమ్య ..... శుభతిథౌ - అస్మాకం సహకుటుంబానాం (జ్ఞాతీనాంచ) క్షేమస్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం - మమ ఇహజన్మని శ్రీగురునాథేశ్వర ప్రసాదసిద్ధిద్వారా సర్వాపచ్ఛాంతిపూర్వకః దీర్ఘాయుః పుత్ర ధన- ధాన్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం శ్రీగురునాథ దేవతా రాధన పాయస హవిః పదనారియుక్త శ్రీ హరిహర పుత్రస్వరూప గురునాథస్వామి దేవతాముద్దిశ్య శ్రీ గురు నాథేశ్వరస్వామి ప్రీత్యర్థం సంభవద్భిః ద్రవ్యైః - సంభవ ద్భిః పదార్థైః - సంభవితానియమేన యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥

అసునీతే ఇతి మంత్రేణ ప్రాణప్రతిష్ఠాపనచేసి

ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునఃప్రాణమిహనో దేహిభోగమ్ । జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరన్తమనుమతే మృళయానస్వస్తి । అమృతంవై ప్రాణా అమృతమాపః ప్రాణానేవయథా స్థానముపహ్వయతే॥

తతః పీఠపూజాం కరిష్యే॥

ప్రాగ్ద్వారే శ్రియై నమః
దక్షిణద్వారే ద్వారశ్రియై నమః

Scanned by CamScanner

పశ్చిమద్వారే ద్వారశ్రియై నమః

ఉత్తరద్వారే ద్వారశ్రియై నమః

తన్మధ్యే షోడశకళాత్మనే శ్రీ హరిహరపుత్ర స్వరూప గురునాధేశ్వరస్వామినేనమః—

ధ్యానం :—

శ్లో॥ శివకేశవ సంభూతం - చతుర్బాహుం త్రిలోచనం

త్రిశూల ఖడ్గ డమరు - చక్రాద్యాయుధ ధారిణం

గురునాధ మహం ధ్యాయే సర్వకామ వరప్రదం॥

శ్రీ హరిహరపుత్రస్వరూప గురునాధేశ్వర దేవతాభ్యో నమః ధ్యానం సమర్పయామి.

శ్లో॥ అశ్వత్థపత్ర శయ్యాయాం - సంజాత ప్రమథాధికం

లోకసంరక్షణాసక్తం - గురుమావాహయామ్యహం

శ్రీ హరిహరపుత్రస్వరూప గురునాధ దేవతాభ్యోనమః ఆవాహనం సమర్పయామి.

శ్లో॥ సువర్ణ ఖచితం పీఠం నవరత్న సమన్వితం

సింహాసనం ప్రదాస్యామి సంవిశధ్వ మిహాత్రభో॥

శ్రీ హరిహర పుత్రస్వరూప గురునాధ దేవతాభ్యోనమః స్వర్ణఖచిత సింహాసనం సమర్పయామి.

Scanned by CamScanner

శ్లో॥ పరోపర సమానీతం - జలం కాశీ సంస్థితం
పాదయోర్గురునాథాహ సర్వతో పావయ స్వయమ్॥

శ్రీ హరి ... నమః పాదయోః పాద్యం - సమర్పయామి।

శ్లో॥ సువర్ణకలశానీతం - సుగంధ కుసుమాన్వితం
గురునాథ గృహాణార్ఘ్యం - సర్వసంపత్ప్రదాయః.

శ్రీహరి... నమః హస్తయోః అర్ఘ్యమర్ఘ్యం సమర్పయామి

శ్లో॥ పవిత్రముదకం దివ్యం - స్వర్ణపాత్రస్థితం శుచి
గృహాణాచమనార్థాయ - గురునాథ సుఖప్రదమ్॥

శ్రీ హరి ... నమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

శ్లో॥ పంచామృతైః పంచమంత్రైః- దధిక్షీర ఘృతాదిభిః
మధునాచమహాబాహో - స్నాపయే హరిహరాత్మజం॥

శ్రీహరి ... నమః పంచామృతస్నానం సమర్పయామి.

శ్లో॥ గంగాది పుణ్యతీర్థేభ్యో - మయానీతేన వారిణా
స్వర్ణపాత్రస్థితేనాద్య - స్నానమంగీకురు ప్రభో॥

శ్రీ హరి ... నమః శుద్ధోదకస్నానం సమర్పయామి.

శ్లో॥ స్వర్ణాంచల సమాయుక్తం వస్త్రయుగ్మం తటిత్ప్రభం
మయార్పితం గృహాణేదం రమ్యం హరిహరాత్మజమ్॥

శ్రీ హరి ... నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

Scanned by CamScanner

శ్లో॥ సువర్ణతంతు సంభూతం - యజ్ఞసూత్రం మయార్పితం
అంగీకురుష్వ దేవేశ - గురోమంత్ర కృత్రితమ్॥

శ్రీ హరి ... నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

శ్లో॥ సుగంధద్రవ్య సంయుక్తం - కర్పూరేణ సువాసితం
చందనం తే ప్రదాస్యేహ - మంగీకురు విలేపనమ్॥

శ్రీ హరి ... నమః శ్రీగంధం సమర్పయామి.

శ్లో॥ హరిద్రాచూర్ణ సంయుక్తాన్ - కుంకుమేన సమన్వితాన్
మయార్పితానక్షతాంశ్చ - గృహ్ణీష్వ ప్రమథాధిప.

శ్రీ హరి ... నమః అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి

శ్లో॥ బిల్వపత్రై ర్ద్రోణపుష్పైః - కరవీరైః కుశేశయైః
తులస్యాకర్ణికారైశ్చ - గురునాథాహ మర్చయే॥

శ్రీ హరి .... నమః నానావిధ పుష్పాణి సమర్పయామి.

## — అథ అంగపూజ —

౧ గురవే నమః పాదౌ పూజయామి

౨ నాథాయ నమః కటిం పూజయామి

౩ ఈశ్వరాత్మజాయ నమః నాభిం పూజయామి

౪ శాస్త్రే నమః హృదయం పూజయామి

Scanned by CamScanner

౫ శూలఖడ్గధరాయ నమః — భుజాన్ పూజయామి

౬ లోకరక్షకాయ నమః — కంఠం పూజయామి

౭ పాయసాహార విహార
నిరతాయ నమః — ముఖం పూజయామి

౮ భక్తసంతృప్తదాయ నమః — నాశికాం ,,

౯ త్రినేత్రాయ నమః — నేత్రాణి ,,

౧౦ అశ్వత్థశాఖాపత్రప్రియాయ నమః — కర్ణౌ ,,

౧౧ మోహినీసుతాయ నమః — లలాటం ,,

౧౨ హరిహరాత్మజాయ నమః — శిరః పూజయామి

ఇచట శివాష్టోత్తరశత నామములు చెప్పవలెను.

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం - సుగంధం సుమనోహరం
గురునాథ ప్రదాస్యామి - ధూపమంగీకురు ప్రభో.

శ్రీ హరిహరపుత్రస్వరూప గురునాథ దేవతాభ్యో నమః
ధూపమాఘ్రాపయామి.

శ్లో॥ పంచవర్తి సమాయుక్తాం - గోఘృతేన సమన్వితాం
దీపం క్రిం దర్శయామి - శంభో భవ హరాత్మజ.

శ్రీ హరి ... నమః దీపం దర్శయామి.

ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

Scanned by CamScanner

కొబ్బరికాయకొట్టి అవసరమైన నైవేద్యమును పెట్టవలెను.

పిదప - గృహమధ్యభాగమున పొయ్యినేర్పరచి

పాయసపాకః పాత్రం గంధపుష్పాక్షతై రలంకృత్య

(పొంగలి తప్పేలకు పసుపు కుంకుమలచే అలంకరించి)
జలముచే శుద్ధిపరచి పసుపు కుంకుమలచే పొయ్యిని అలంకరించి - పాత్రను పొయ్యిపైనుంచి అగ్నిని ప్రజ్వలింపజేసి

శ్లో॥ క్షీరార్ణవ సముద్భూతే - కామధేనో మునిప్రియే
ప్రదాతుం గురవేహవ్యం - దేహి క్షీరాణి కామదే.

ఇతి గోక్షీరాణి హవ్యపాత్రాణి విన్యస్య

(ముందుగా ఆవుపాలుపోసి) పాత్రే పరిమిత ఉదకం పూరయిత్వా (పొంగలికి సరిపడు నీళ్ళుపోసి) ఐదు మానికల బియ్యముతో మగవారే రుద్రపారాయణము (నమక, చమక, పురుషసూక్తములు) చేయుచు పాయసమును తయారుగావింపవలయును. ముందుగా పాయసమునకు బియ్యము కడిగిఉంచవలెను. పాయసమునకు తగుబెల్లముకొట్టి ఉంచవలెను. పాయసము రుచ్యముకొరకు యేలకాదిద్రవ్యములను చేర్పవలె. పాయసము సిద్ధమయిన పిమ్మట అగ్నిని తగ్గించవలెను.

(ఈ బియ్యములోనె కొలత తో బూరెలు చేయించి నివేదన చేసెదరు) రావి ఆకుల తో పన్నెండు (చిన్నవి)

Scanned by CamScanner

విస్తర్లు కట్టి ఉంచవలెను. వాటిలో కూడ పాయసము (పొంగలి) పెట్టి, విస్తర్లలోని పాయసముపై - పొయ్యి మీదగల పాయసభాండములోను, బూరెలతోనూ, మహా నైవేద్యపదార్థములపై అభికరించి —

ఓం భూర్భువస్సువః - తత్సవితుర్వరేణ్యం - భర్గోదేవస్య ధీమహి - ధియో యోనః ప్రచోదయాత్ - సత్యంత్వర్తేన పరిషించామి - అమృతమస్తు - అమృతోపస్తరణమసి —

శ్లో॥ సుపక్వం పాయసం స్వాదు- వ్యంజనాపూపసంయుతం
స్థితం ద్వాదశపాత్రేషు - శుచినో ఘృతమిశ్రితమ్.
గురునాథార్పయామీదం - భుజ్యతాం వరదోభవ.

శ్రీహరిహరపుత్ర స్వయాపగురునాథేశ్వరస్వామి దేవతాభ్యో నమః - పూర్ణభాండస్థిత పాయసాన్నం - ద్వాదశపాత్రేషు స్థిత - పాయసాన్న-అపూపభక్ష్య సహిత- మహానైవేద్యం సమర్పయామి.

ఓం ప్రాణాయస్వాహా ఓం అపానాయస్వాహా
ఓం వ్యానాయస్వాహా ఓం ఉదానాయస్వాహా
ఓం సమానాయస్వాహా మధ్యే మధ్యే పానీయం

సమర్పయామి - హస్తౌ ప్రక్షాళయామి - పాదౌ ప్రక్షాళయామి - శుద్ధ ఆచమనీయం సమర్పయామి —

Scanned by CamScanner

శ్లో॥ నాగవల్లీదళైః శ్వేతైః - వర్ణైః పూగీఫలాన్వితం
ముక్తాచూర్ణ లవంగైలా - యుక్తం తాంబూలమర్పయే.

శ్రీ హరి .... నమః తాంబూలం సమర్పయామి.

తాంబూలచర్వణానంతరం ఆచమనీయం సమర్పయామి.

శ్లో॥ పూజాసాద్గుణ్య సిద్ధ్యర్థం - స్వర్ణ పుష్ప ఫలాన్వితా
దక్షిణాం తే ప్రదాస్యామి - భక్త్యైశ్వర్య ప్రదాయకం.

శ్రీ హరిహర ... నమః దక్షిణాం సమర్పయామి.

శ్లో॥ అనేకవర్తి సంపన్నం - గోఘృతాక్తం సుమంగళం
నీరాజనం దర్శయామి - గురు కర్పూర సంయుతం.

శ్రీ హరిహర ... నమః నీరాజనం దర్శయామి.

నీరాజనానన్తర మాచమనీయం సమర్పయామి.

శ్లో॥ ఈశ్వరాత్మజదాస్యామి - పుష్పాంజలి మహం ప్రభో
గురునాథ గృహాణేమం - సర్వసంపత్ప్రదాయక.

ఇచ్చట మంత్రపుష్పము చెప్పనగును.

శ్రీ హరిహర ... నమః దివ్య సువర్ణ మంత్రపుష్పాంజలిం సమర్పయామి.

శ్లో॥ ప్రదక్షిణత్రయం కృత్వా ప్రణమామి ముహుర్ముహుః
ఆపన్నివారణం కృత్వా సర్వసంపత్ప్రదో భవ.

శ్రీ హరి ... నమః ప్రదక్షిణ నమస్కారాన్సమర్పయామి

Scanned by CamScanner

శ్లో॥ శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం -
విద్యాబుద్ధిం శ్రియం బలం
ఆయుష్యం తేజ మారోగ్యం -
గురునాథ ప్రదేహి మే.

శ్రీ హరి ... నమః ప్రార్థనా త్సమర్పయామి.

శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా -
తపఃపూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాతి
సద్యోవందే తమచ్యుతమ్.

మంత్రహీనం క్రియాహీనం -
భక్తిహీనం హరాత్మజ
యత్పూజితం మయాదేవ
పరిపూర్ణం తదస్తు మే॥

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా -
నైవేద్యేనచ - భగవాన్ గురునాథ స్సుప్రీత స్సుప్రసన్నో
వరదో భవంతు.

శ్రీ హరిహరపుత్ర స్వయాంప గురునాథేశ్వర స్వామి పూజా
కల్పోక్త సంపూర్ణ సకలఫలావాప్తిరస్తు.

మమ ఆచరిత వ్రతం సువ్రతమస్తు.

విడప పాయసమును, విస్తర్లలోగల నైవేద్య ప్రసాదమును పరిహరించకుండా భుజింపజేయవలెను.

(వ్రతము లేనివారు భుజింపరు గాన) వ్రతముగల వారిచేతనే భుజింపచేయవలెను. స్త్రీ పురుష భేదములేదు.

చివరకు ఉద్వాసన చేయవలెను.

దక్షిణ తాంబూలాదులచే బ్రాహ్మణుల సత్కరించి వారి ఆశీస్సు నొందవలెను.

శుభ కార్యాంతముల యందు ఈ వ్రతమునల్పుట ఆచారమై యున్నది.

గొప్ప మహాఫలమునిచ్చు ఈవ్రతమును భక్తితో ఆచరించి వ్రతకథను శ్రద్ధతో విని ప్రసాదమును భుజించిన వారికి శ్రీ హరిహర పుత్రుడగు శ్రీ గురునాథస్వామి కృప వలన సకల సంపదలు సిద్ధింపగలవు. సందేహ మావంతయు లేదు.

భక్తితో కథ వినినవారు భగవదనుగ్రహ పాత్రులు కాగలరని సూతమహాముని తెలుపగా శౌనకాది మహా మునులు గొప్పగా ఆనందించిరి.

శ్రీ గురునాథవ్రతము సమాప్తమ్.

Scanned by CamScanner

శ్రీ హరిహరపుత్ర గురునాథస్వామినే నమః

# శ్రీ గురునాథస్వామివారి

# వ్రతకథ

(కూర్మపురాణాంతర్గతము

శ్రీమదఖండ భూమండలమున కలంకారభూతంబైన భరతఖండమునందు మిగుల పుణ్యకరంబైన నైమిశారణ్యమునందు శౌనకాది మహామునులు దీర్ఘ సత్రయాగము చేయుచుండిరి.

అచటికి వ్యాసశిష్యుడై సకల పురాణార్థములను తెలిసికొనిన సూతమహాముని వచ్చెను. సూతమహామునిని సగౌరవముగా కూర్చుండజేసి "ఆర్యా! మీరనేకపురాణముల వినిపించగా విని సంతసించినాము. గురునాథోత్తముని వృత్తాంతము వినవలయునని అభిలాష కలిగియున్నది." అని కోరగా ఆయన ఇట్లనెను. నైమిశారణ్యవాసులగు శౌనకాది మునోత్తములారా! దాచదగినదియు, ఆశ్చర్యకరమైనదియు, లోకముల పవిత్రము చేయునదియు, కూర్మపురాణాంతర్గతమైనదియు, శివకేశవపుత్రుడైన గురునాథేశ్వర చరిత్రము చెప్పెద వినుడు.

Scanned by CamScanner

గురునాథుని సేవించిన మానవులకు ఆయురారోగ్య ఐశ్వర్య, ధనధాన్య, పుత్ర పౌత్రసంపద అభివృద్ధి కలుగును. ఆపదలు నశించును.

"ఓ సూత మహాఋషీ! నీవు సకల రహస్యములు తెలిసినవాడవు. మహాపురుషుల రూపులగు శివకేశవులకు ఇరువురకును గురునాథుడు పుత్రుడెట్లయ్యెను? గురునాథుని స్వరూపమెట్టిది? ఆ గురునాథదేవునకు పూజాదులెట్లు చేయవలెను? ఆ దేవుని చరిత్ర ఎటువంటిది? మీ వచనములు మిగుల ఆశ్చర్యమును కలుగజేయుచున్నవి. ఈ విషయములను జెప్పి మమ్ముల కృతార్థుల జేయు మహాత్మా!

సూతుడిట్లనెను "ఓ మునులారా! గురునాథదేవుని వృత్తాంతము జెప్పెద వినుడు. పూర్వము దేవతలు రాక్షసులును ఒకటిగా జేరి తమ తేజోబలము చేత అమృతమును బుట్టింపవలయునని ప్రయత్నించి మందరపర్వతమును ప్రార్థించి పెకలించి తెచ్చి కవ్వముగా జేసి ఆదిశేషుని త్రాడుగా నుంచుటకు ఆమోదింపజేసి పాలసముద్రమును మథింపుచుండిరి. ఆ సమయమున మందరపర్వతము క్రుంగిపోవుచుండగా నారాయణమూర్తి కూర్మరూపమును ధరించి ఆ పర్వతమును వీపున ధరించి లేవనెత్తెను. పిమ్మట దేవతలు రాక్షసులు మరల సముద్రమథనము సాగించుచుండిరి.

Scanned by CamScanner

సముద్రమునుండి ప్రథమమున (1) హాలాహలమను పేరుగల విషము పుట్టెను. లోకమును నశింపజేయునట్టి సామర్థ్యముగల ఆవిషమును పరమశివుడు మ్రింగి కంఠమునందే నిలిపెను. తదుపరి సముద్రమునుండి (2) ఐరావతము (3) పారిజాతము (4) ఉచ్చైశ్రవము (5) లక్ష్మీదేవి (6) కామధేనువు (7) కౌస్తుభమణి (8) అప్సరసలు కడకు (9) అమృతము పుట్టెను. వీటిని దేవేంద్రాది దేవతలు గ్రహించిరి. అమృతమును బలవంతముగా రాక్షసులు అపహరించిరి. శ్రమఫలితము పొందలేకపోయితిమని దేవతలు దుఃఖించిరి అనంతరము అమృతముకై దేవ, దానవులు కలహించుచుండగా భక్తపరాధీనుడు, భగవంతుడగు శ్రీనారాయణమూర్తి దేవతలకు అభయమిచ్చెను. రాక్షసుల దుండగముల తొలగించుటకై - దేవతలకు అమృతము నీయదలచి దివ్యసుందర రూపమగు మోహినీరూపమును బొంది తన క్రీగంటిచూపులచే ఆనందము కలుగునట్లు చూచుచు వారినందర మందగమనము ను చేయుచుండెను.

ఆజగన్మోహన రూపమును రాక్షసులజూచి మోహినీదేవితో సరససల్లాపమును జేయ నభిలాషులవారై మెల్లగ మృదువచనముల నిట్లనిరి.

"ఓ స్త్రీలలామా! మాకందరకు అమృతములపాన

Scanned by CamScanner

కలహము సంభవించినది. గాన ఈ అమృతమును మేమందరము సమానబలముచే క్షీరసముద్రము మథించి సంపాదించితిమి. కావున భేదమించుకైనను లేకుండునట్లు నీవు మాకందరకు సమానముగ పంచిపెట్టుము అని కోరిరి."

మోహిని మాయచే మోహము చెందిన వారై యా జగన్మోహినికి కలశము నిచ్చిరి.

అమృతకలశమును గైకొని చిరునగవుతో దేవతలు ఒకవరుసలోను రాక్షసులు మరియొక వరుసలోను కూర్చుండుడు. అట్లుచేసిన అందరకు వరుసగా అమృతము పంచెదనని చెప్పి తన చూపులచేతను, భావగర్భితమగు వచనములచేతను, నవ్వులచేతను, రాక్షసుల మోహపరచుచు అమృతమును ముందుగ దేవతలకు నొసంగుచుండెను. ఆ సమయమున పరమేశ్వరు డచ్చోటికి నేగుదెంచి మోహినీరూపమును జూచి అత్యాశ్చర్యమున మన్మథోద్రేకముచేత నో తరుణీమణి! నాతోడ క్రీడింపుము. నీయందు నాకు ఎక్కువ ప్రేమ జనించినది. అనగా ఆ జగన్మోహిని - ఓ పరమేశ్వరా నాతో సంభోగము చేయవలయునని నీకు కుతూహలమెట్లు కలుగుచున్నది? నేను నారాయణుడను. దానవరాక్షసులను వంచించి దేవతలకు అమృతం బీయదలంచి మోహినీరూపమును ధరించితిని. అని పలికి లజ్జతో తలవంచుకొనెను. ఆ

Scanned by CamScanner

మోహినింజూచి "పూర్వమొకప్పుడు మానవులకు మోహమును కల్పించుటకు నీవు ఇటువంటి స్వరూపము కలిగి నాతో రమించుటకు ఇచ్ఛగించితివి కదా? ఇప్పుడు ఇది సమయము కాదని మరియొక కాలమందు క్రీడింతునని చెప్పి యుంటివి గనుక నాతో క్రీడింపుమనెను.

ఇట్లు పలుకుచున్న ఈశ్వరుని వచనములు విని జగన్మోహిని లోకములను మోహింపజేయుటకు సమర్థురాలై సిగ్గుచే పరుగిడుచుండె. ఈశ్వరుడు నామె పైటకొంగు పట్టుకొని వెంటనంటి పరుగిడుచుండెను. అట్లు పరుగిడచు సుందరముగా నుండెడి నేరేడుచెట్ల గుంపులచే ప్రకాశించుచున్న మేరుప్రాంతమునందలి సాల (మద్ది) వృక్షతలమునందు మోహినితో శంకరుడు క్రీడించినవాడాయెను.

అప్పుడా జగన్మోహిని పరమేశ్వరుల క్రీడనుసహింపక బాలక శరీరమందంతటను వికారితవు చెమటగారదొడగెను. ముఖమునుండి ఫేనిలోదకమును ప్రసరింపజేసెను. ఆశ్వేదోదకమే గండకీనది యనుపేరున మహానది అయ్యెను.

(ఆనదియందే సాలగ్రామములు పుట్టుచున్నవి (పరమేశ్వరుని సంగమమువలన నా జగన్మోహిని సద్యోగర్భము ధరించెను.

అటుపిమ్మట :—

శ్లో॥ అథాశ్వత్థతలే పత్ర - పుంజే పుత్ర మజీజనత్
త్రిలోచనం చతుర్బాహుం. పిత్రోస్సారూప్య విగ్రహమ్

త్రిశూల ఖడ్గచక్రాది - ధరం షోడశ వార్షికం
వీరభద్ర సమం శౌర్యే - సౌందర్యే జననీసమమ్॥

మార్గశీర్షే ధనుర్యుక్తే - పూర్ణిమాయాం గురువాసరే
ఆర్ద్రాయాం భక్తరక్షార్థం - జాతో హరిహరాత్మజః॥

రావిచెట్లుగల ప్రదేశములలో పత్రసముదాయము నందు మూడు నేత్రములు, నాలుగు భుజములు, శివకేశవుల స్వరూపమైనవాడును, త్రిశూల, ఖడ్గ, శంఖ, చక్రములు ధరించినవాడును, పదునారు సంవత్సరముల వయస్సుగల వాడును, వీరభద్రునిబోలు శౌర్యమును, జగన్మోహినితో సమానమగు సౌందర్యము గలవాడును, హరిహర తనూభవుడగు గురునాథుడు (ఈయనకే శాస్త అని పేరుకూడా కలదు) మార్గశిరశుద్ధ పూర్ణిమ గురువారము ఆర్ద్రానక్షత్రయుక్త ధనుర్లగ్నమున మోహినీదేవతకు పుట్టెను.

ఆపుత్రునిజూచి చంద్రశేఖరు సంతసించెను.

Scanned by CamScanner

1. గురునాథుడు 2. శాస్తని 3 హరిహరాత్మజుడు 4. శూల ఖడ్గ ధరుడు 5. లోకసంరక్షకుడు 6. ఈశ్వరాత్మజుడు 7. పాయసాన్న ప్రియుడు 8. త్రినేత్రుడు 9. మోహినీసుతుడు 10. భక్తసంప్రదుడు 11. అపూపప్రియుడు 12. అశ్వత్థశాఖాపత్రి ప్రియుడు అని పది రెండు నామములు శంకరుని చేత పొందిన గురునాథుడు తల్లికి నమస్కరించి "ఓ తల్లీ! నేను చేయవలసిన కృత్యము తెల్పు" యని అడిగెను. మోహిని "పుత్రోత్తముడవైన ఓ గురునాథా! పుత్ర పౌత్ర ధనధాన్యాధికముల కోరు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు శూద్రాన్నము చేతను, అపూపాది భక్ష్యాదుల చేతను నిన్ను పూజించిన వారికి సకలార్థముల నొసగుమని చెప్పెను. పుత్రవాత్సల్యమున గురునాథునకు అమ్మాతంబు నిచ్చెను.

పిమ్మట గురునాథుడు తండ్రియగు ఈశ్వరునకు భక్తితో నమస్కారము చేసి యిట్లనియె "ఓ తండ్రీ! పరమేశ్వరా! నేను చేయదగిన పనియెద్ది? ఎచట నివసించవలెను? నేను విహరించుటకు తగిన ప్రదేశమెక్కడ? తెలుపగోరుచున్నాను."

---

N.B.: (11) అపూపప్రియుడు లేక బిల్వపత్రార్చన ప్రియుడనగును

"ఓ పుత్రోత్తమా! గురునాథా! నీవు కైలాసమునందు నివసింపుము. ప్రమథగణములకు ప్రభుడవై యుండి లోకరక్షణ యను పని నవలంభింపుము. భూలోకమందు భక్తితో నిన్ను పూజించువారలకు కొల్లలుగను ఆయుష్యము, ఆరోగ్యము, ఐశ్వర్యము, సర్వసంపత్తులు, కీర్తి, పుత్రమిత్రాదుల నొసంగు" అని పరమేశ్వరుడు గురునాథునితో చెప్పెను. అనంతరము పార్వతీ చంద్రశేఖరులు అచ్చటనే అంతర్ధానమునొంది తమతమలోకములకుం బోయిరి.

పిమ్మట బ్రహ్మదేవు డచ్చోటునకు దక్ష, భృగు, బృహస్పతి, ఇంద్రాది దిక్పాలురతో గూడ నేగుదెంచి హరిహరాత్మజుడగు గురునాథునిజూచి షోడశోపచారములం బూజించెను. అట్లు పూజించి యా బ్రహ్మదేవుడు తనతో వచ్చిన దేవతలనుజూచి యిట్లనెను.

ఓ దేవతలారా! శివదేవుల తేజస్సు ప్రత్యేకముగా నొక్క ఆకారము ధరించె. కావున ప్రజానాథుడును లోకరక్షకుడైన యీగురునాథుని అందరు పూజింపుడు." అనంతరము దక్షాది బ్రహ్మలును, ఇంద్రాది దిక్పతులును, మరుత్తులును, వసువులును, సిద్ధులును, పితృదేవతలును గురునాథుని బూజించిరి.

Scanned by CamScanner

ఆసమయమున దేవదుందుభులు మ్రోగె. అప్సరసలు నృత్యముచేసిరి. నారదాది మునివరులు వివిధస్తోత్రములను జేసిరి.

అంతట గురునాథుని అనుమతమునుబొంది తమతమ లోకములకు బోయిరి. గురునాథస్వామి కైలాసమునకు బోయి ప్రమథాధిపత్యమును వహించి యచట విహరించుచుండెను.

లోకాస్సమస్తా స్సుఖినో భవంతు.

శ్రీ గురునాథవ్రతకథ సమాప్తమ్

